M. B., B. S. & B. Tech
ప్రవేశ పరీక్షలు
మొదటి బ్యాచికి తరగతులు
తేదీ 30-4-81 న ప్రారంభము
హాస్టలు వసతి లభించును.
శ్రీ వెంకటరాయుడు మెమోరియల్ కాలేజి
మెయిన్ రోడ్, కాకినాడ. ఫోన్: 4167

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

భాగ్యలక్ష్మి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లాటరీ
విదేశీయులకు మాత్రమే:
ప్రతినెలలో
8 మరియు 23 తేదీలలో
ప్రత్యేక బహుమతి:
రూ. 2,00,000
(అన్ని సిరీసులకు చెల్లు)

ANDHRA PATRIKA — Regd. No. H/HD 231—Licenced to Post Without Prepayment. — హైదరాబాద్ — మంగళవారం — 21-4-1981 — సంపుటం: 68 — సంచిక: 20 — పుటలు: 6 — వెల: 40 పైసలు — ★ HYDERABAD EDITION

ప్రభుత్వాన్ని పడగొట్టాలని అనుకోవడం పగటికలలు కనడమే

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 20: రాష్ట్ర ప్రభుత్వాన్ని పడగొట్టాలనుకునే వారు కేవలం పగటి కలలు కంటున్నారని ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య తన విమర్శకులను హెచ్చరించారు.

మలేషియాలో ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభించి తిరిగి వచ్చిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ విధంగా అన్నారు.

కృష్ణా నదీజలాల అంశాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఇలా అన్నారు. ఇప్పటికే ఆ అంశంపై ఎన్నో సార్లు చర్చించడం జరిగింది. ఇప్పుడు మళ్లీ ఆ అంశాన్ని లేవనెత్తడం అనవసరం. ఈ అంశంపై ఇప్పటికే

ప్రొద్దుటూరు మిల్క్ ఫుడ్స్ లిమిటెడ్

పాల పదార్థముల కర్మాగారము, ప్రొద్దుటూరు

(రాష్ట్ర ప్రభుత్వ యూనిట్)

జనరల్ మేనేజరువారి కార్యాలయము,
ప్రొద్దుటూరు
తేది: 15—4—1981

టెండరు నోటీసు

ఈ దిగువ తెలిపిన మార్గములలో వివిధ పాల సేకరణ కేంద్రములనుండి పాలను లారీల ద్వారా రవాణా చేయుటకు సీలు చేసిన టెండర్లు వేయ్యేరుగా కోరబడుచున్నవి.

రూటు పేరు	కాంట్రాక్టు కాల పరిమితి	లోడుకు సమయము రాను పోను దూరము	కిట్టువలసిన ధరావల్సు
పద్మరాల—ప్రొద్దుటూరు (వయా పెద్ద పసుపల అరకట మేరురాజపాలెం)	ఒక సం.	252కి.మీ.	రూ. 2000
ప్రొద్దుటూరు—ప్రొద్దుటూరు (వయా కమలాపురం—పెద్దచెప్పాలి)	"	164కి.మీ.	2000
కాకునూరు—మిడుతూరు—ప్రొద్దుటూరు (వయా తిప్పిరెడ్డిపల్లె)	"	195కి.మీ.	2000
ఆల్లూరు—ప్రొద్దుటూరు (వయా జమ్మలమడుగు)	"	236కి.మీ.	2000

నిబంధనలు: 1. టెండరు షెడ్యూలులో పాటు నియమ నిబంధనలు రూ. 11—00 ఒక్కొక్క మార్గమునకు చెల్లించి ఆఫీసు పని వేళలందు తేది 15—5—81 మధ్యాహ్నము 12 గం. లకు క్రింది సంతకముదారునుండి పొందవచ్చును.

టెండరుదార్లు ప్రతి రూటుకి రూ. 2000—00 ధరావత్తు సిండికేటు బ్యాంకు డిమాండు డ్రాఫ్టు జనరల్ మేనేజరు వారి పేర తీసుకొని జత పరచవలెను.

సీలు చేసిన టెండరు తీసుకొను ఆఖరు తేది 15—5—81 మధ్యాహ్నము 3 గం.

టెండరు అదేరోజు అనగా 15—5—81 మధ్యాహ్నము 4 గం. లకు టెండరులు వేసే వారి అనుమతి పొందిన ఏజంట్లు సమక్షములో టెండరు తెరవబడును.

టెండరు రూటు పేరు సీలు చేసిన కవరుపై స్పష్టముగా వ్రాయవలెను.

టెండరు షెడ్యూలులో అడిగే వివరములు తయారీ, కెపాసిటీ, బండి నెంబరు తప్పక పూర్తి కలెను.

ఏ కారణము తెలుపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు లేదా స్వీకరించుటకు మరియు మార్పులు చేయుటకు జనరల్ మేనేజరు వారికి సర్వ హక్కులు కలవు యున్నవి.

(స) జనరల్ మేనేజర్,
పాల పదార్థముల కర్మాగారము,
ప్రొద్దుటూరు.

ఆంధ్రసచిత్రవారపత్రిక తప్పక చదవండి

ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్

రిజిస్టర్డు కార్యాలయము:

"పరిశ్రమ భవన్", బషీర్‌బాగ్, హైదరాబాద్.

లఘు పరిశ్రమలను నెలకొల్పదలచిన అవ్యాపారిక పారిశ్రామిక వేత్తలు వివిధ ప్రభుత్వ శాఖల నుండి, ఇతర సంస్థల నుండి అనేక శీర్షికలు, మంజూరీలు పొందవ్సి ఉంటుంది. ఈ విధానాలను క్రమబద్ధం చేసి ఒకేచోట సేవలను అందజేస్తూ తద్వారా అవ్యాపారిక పారిశ్రామిక వేత్తలు అన్ని శాఖలను సంప్రదించాల్సిన అవసరం లేకుండా మలభిరం చేయడానికి "సమూహ సంస్థ" అను పేర్లాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వారు తమ దరఖాస్తులను ఒకేచోట అంటే జిల్లా పరిశ్రమల కేంద్రంలో దాఖలు చేయవచ్చు. ఈ కేంద్రం వారు ఈ దరఖాస్తులను ఆయా శాఖలకు పంపి వాటి నుంచి మంజూరీలు పొందడంలో అవ్యాపారిక పారిశ్రామిక వేత్తలకు తోడ్పడుతారు.

ఈ విషయంలో అవ్యాపారిక పారిశ్రామిక వేత్తలకు సహాయం అందజేస్తూ మార్గదర్శకత్వం వహించడానికి పీలుగా దిగువ పేర్కొన్న ఎ. పి. ఎస్. ఎస్. ఐ. డి. సి. యూనిట్ అధికారులు అవ్యాపారిక పారిశ్రామికవేత్తలు, జిల్లా పరిశ్రమల కేంద్రాల ముఖ్య అనుబంధ కర్తలుగా వ్యవహరిస్తారు. పరిశ్రమలను నెలకొల్పడంలో సహాయం తోడ్పాటు పొందదలచిన అవ్యాపారిక పారిశ్రామికవేత్తలు సంబంధిత ఎ. పి. ఎస్. ఎస్. ఐ. డి. సి. యూనిట్ అధికారిని సంప్రదించవచ్చు.

క్రమ సం.	జిల్లా పేరు	అధికారి పేరు	చిరునామా
1.	పశ్చిమగోదావరి	శ్రీవై. వెంకటరావు	స్టోర్స్ అధికారి, ముడిసరుకుల సేవా కేంద్రం, నిడదవోలు.
2.	నిజామాబాద్	శ్రీపి.వి.ఎ.రామకృష్ణ	స్టోర్స్ అధికారి, ఇ/సి ముడిసరుకుల సేవా కేంద్రం, నిజామాబాద్
3.	ఒంగోలు	శ్రీవిస్.శివయ్య	స్టోర్స్ అధికారి, ముడిసరుకుల సేవా కేంద్రం, ఒంగోలు
4.	గుంటూరు	శ్రీపి.వెంకటేశ్వరరెడ్డి	స్టోర్స్ అధికారి, ముడిసరుకుల సేవా కేంద్రం, గుంటూరు.
5.	చిత్తూరు	శ్రీడి.వి.రావు	స్టోర్స్ అధికారి, ముడిసరుకుల సేవా కేంద్రం, తిరుపతి.
6.	విశాఖపట్టణం	శ్రీకె.వీరభద్రరావు	వర్క్స్ సూపరింటెండెంట్, జనరల్ ఇంజనీరింగ్ వర్క్‌షాపు, పారిశ్రామిక వాడ, విశాఖపట్టణం.
7.	పశ్చిమగోదావరి	శ్రీపి.సాంబశివరావు	వర్క్స్ సూపరింటెండెంట్, జనరల్, ఇంజనీరింగ్ వర్క్ షాపు, పామర్రుకోట
8.	కృష్ణా	శ్రీవి.పట్టిరాజు	వర్క్స్ సూపరింటెండెంట్, జనరల్ ఇంజనీరింగ్ వర్క్‌షాపు, విజయవాడ—7
9.	వరంగల్	శ్రీకె.గోపాలరావు	సీనియర్ వర్క్స్ సూపరింటెండెంట్ జనరల్ ఇంజనీరింగ్, వర్క్ షాపు, వరంగల్.
10.	కడప	శ్రీకె.సుబ్బిరెడ్డి	వర్క్స్ సూపరింటెండెంట్, జనరల్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ వర్క్‌షాప్, పారిశ్రామికవాడ, కడప.
11.	అనంతపూర్	శ్రీకె.సీతారామ్	వర్క్స్ సూపరింటెండెంట్, సిటీ మెటల్ వర్క్‌షాపు, ఉరవకొండ.
12.	కర్నూలు	శ్రీపి.ఎస్.వాదిరి	వర్క్స్ సూపరింటెండెంట్, బాంబేజ్ అండ్ గాస్ కాట్ తియారీ యూనిట్, కర్నూలు.
13.	ఆదిలాబాదు	శ్రీకె.వి.వి.రామయ్య	వర్క్స్ సూపరింటెండెంట్, సిఫిల్ కమ్ టింబర్ సీజనింగ్ ప్లాంట్, నిర్మల్.
14.	నెల్లూరు	శ్రీబి.హెచ్.భాను మంతరావు	వర్క్స్ సూపరింటెండెంట్, గాజు ఫ్యాక్టరీ, గూడూరు.

(సం) ఎస్. వి. బాలసుబ్రమణ్యన్ ఐ.ఎ.ఎస్.,
ఉపాధ్యక్షులు — మేనేజింగ్ డైరెక్టరు.

No. 983/C3/Advt-11/81

విమర్శన హాస్య నటుడు ఎ.వి. రమణజీ

1955లో నాటకరంగంలో ప్రవేశించాను. అంతకుముందు విజయవాడలోని ఒక సాటకాలలో భక్త కుచేల నాటకంలో నటించాను. నటనను ఒక సవాలుగా స్వీకరించి నాటకరంగంలో ప్రవేశించాను అన్నారు విమర్శన హాస్యనటుడు ఎ. వి. రమణజీ ఒక ఇంటర్వ్యూలో.

పల్లె పడతులు, పాప—సంసారి, అల్లూరి సీతారామరాజు, రంగూన్ రౌడీ, రంగస్థలి, రామశాస్త్రి, మండువా లోగిలి, కట్టెభ్రహ్మన్నవంటి నాటకాలలోనూ, పేద రేని ఆడది, అమ్మాయిలు జాగ్రత్త, మజాగ్గారమ్మాయిలు, అత్తవారిల్లు, మావూరి గంగ, జగ్గాడు, దేవుడు చేసిన బొమ్మలు, ఇల్లాలి ముచ్చట్లు, నీతిగా బచ్చి బతుకు వంటి చిత్రాలలోనూ రమణజీ నటించాడు.

మరో మహాపాదం నాటకంలో [1973లో] భిక్షాలు పాత్రను పోషించి ప్రేక్షకులమన్ననలనుపొందాడు. అంతకుముందు మూడు సంవత్సరాలుగా రమణజీ హాస్య పాత్రలను పోషించి ప్రేక్షకుల మన్ననలను పొందుతున్నప్పటికీ, అవార్డులను గెలుచుకుంటున్నప్పటికీ భిక్షాలు పాత్ర ద్వారా లభించిన ప్రశంసలు నాటన్నింటికంటే అధికమైనవని పలువురు ప్రశంసించారు.

రమణజీ నటనలో ఒక విశేషం ఉన్నది. 1975లో చిలకలూరిపేటలో అఖిల భారత స్థాయిలో జరిగిన నాటక, నాటిక ఏకపాత్రాభినయ పోటీలో రమణజీ, మరో ముగ్గురు నాటకంలో భిక్షాలు పాత్రకూ, కొడుకు పుట్టాలి నాటికలో ఫకీర్ పాత్రకూ, బిస్త్ కొట్టు రంగయ్య ఏకపాత్రాభినయానికీ మెరిట్ సర్టిఫికేట్. ఉత్తమ హాస్యనటుడు, ఉత్తమ నటుడు బహుమతులు ఒకే వేదిక మీద ఒకే రోజు లభించాయి.

నెల్లూరు, కావలి, తెనాలి, విజయవాడ, భీమవరం, పాలకొల్లు, నరసాపురం, పెద్దాపురం వంటి నగరాలలో జరిగిన పోటీలలో ఉత్తమ నటుడుగా, ఉత్తమ హాస్యనటుడుగా రాష్ట్ర స్థాయి బహుమతులను రమణజీ అందుకున్నాడు.

తన అన్నగారయిన కీర్తిశేషుడు ఎ. వి. సుబ్బారావు వద్ద, ఆ తర్వాత నటసార్వభౌమ కోడూరుపాటి నరసింహారావు, (రాయల్ థియేటర్స్) వద్ద శిక్షణ పొందారు. బిస్త్ కొట్టు రంగయ్య అనే సోషల్ డిమ్ గల ఏకపాత్రాభినయ ప్రదర్శనలు ఇంతవరకు రెండు వందలసార్లు నిర్వహించి రమణజీ ప్రశంసలు పొందారు. 1981లో విజయవాడలో జరిగిన అఖిల భారత పారిశ్రామిక వ్యవసాయిక ప్రదర్శనలో బ్రతుకు భయం అనే హాస్యరస ఏకపాత్రాభినయానికి ప్రథమ బహుమతి, కవి కొనరాజు రామయ్య చౌదరి మెమెంటో బహూకరించారు. అలాగే మంత్రి భట్టం శ్రీరామమూర్తి గారి సన్మానం సందర్భంలో బ్రతుకు భయం ఏకపాత్రాభినయం చేసి రమణజీ ప్రజా మన్ననలు పొందారు. ఇటీవల హాస్యంలో కొత్త రీతి ఉన్నది. విషాదంలో కూడా నవ్వించే హాస్య నటన అతనిది.

నాటకాలలో అవకాశాలు రాకపోతే బ్రతకలేమన్న భయంలేదు రమణజీకి. విద్యాశాఖలో ఉద్యోగం చేస్తూ తీరిక వేళలంతా నటన కళాభివృద్ధికి వినియోగిస్తున్నారు.

- వి. ఎస్. అవధాని

అమ్మకం

ఏప్రిల్ 1వ తారీకున నాగపూర్ ఆక్షన్‌లో 8లారీలు చేకు పైజ 4'—0"లోపు లాట్లు కొనియున్నాము. ఇందులో 0—6"× 0—6" పైజ లోపు ఉన్న వి. ఆడుగు రూ.20లు మంది రూ. 60లు లోపు ఎన్ని లారీలు కావాలన్నా ఇవ్వగలవారము.
వసరంగ్ ఇండస్ట్రీస్, గోపాలరెడ్డి రోడ్ విజయవాడ, పోన్ : 74919.

వేలం ప్రకటన

దక్షిణ రైల్వే— వేలం అమ్మకము — పనికిరాని రెయిల్సు, స్లీపర్సు, ఫ్లెయర్స్, నాన్ ఫ్లెయర్స్ (స్క్రాప్స్), బేరింగ్స్, బుష్సింగ్స్, రోలింగ్‌స్టాక్, భారీ కంటైనర్లు మొ. 25—4—81 న MGSD ఆశోకపురం, హైదరాబాదు వందును తేది 29.4.81 న COS ఆఫీసు, ఆయనవారం, మద్రాసు వందును ఉ. 10.00గం.వేంచేయబడును. Galley & Co., Madras - 600002.

జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా

సదరన్ రీజినల్ ఆఫీసు—హైదరాబాద్

జియాలాజికల్ స్కాలర్‌షిప్ అసిస్టెంట్ కావలెను. జీతం: రు. 330—560 వయసు: 25 యేండ్లు మించరాదు. అర్హతలు: గుర్తింపబడిన కాలేజి లాప్ లర్నింగ్ అండ్ క్రాఫ్ట్ నుండి మోడలింగ్‌నందు డిప్లొమా లేదా తత్సమానమైనది పొందియుండవలెను. కావలసినవి: ఈ పోటీలో ఒక ఏడాది అనుభవం. దరఖాస్తులు అందుకోబడు ఆఖరు తేది 30.5.81. davp 606(3)/81.

కృష్ణపట్నం రేవు అభివృద్ధికి రు. 7 కోట్లు

వెంకటగిరి, ఏప్రిల్ 20: నెల్లూరు జిల్లా, కోట మండలంలో చేపన తూపిలిపాలెం గ్రామంలో రాష్ట్ర టూరిజం శాఖ యాత్రికుల సౌకర్యమునకు లక్షల వరహాలు, వేల రూపాయల వ్యయంతో నిర్మించబడిన యాత్రికుల అతిథిగృహమునకు బుధవారం 17వ తేదీ కామ్యాశ్రమాధ్యక్షులు శ్రీ ఎన్ జనార్దనరెడ్డి ప్రారంభోత్సవము చేశారు. సభకు నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ టి. ముని రత్నం అధ్యక్షత వహించారు.

జిల్లా పౌర సంబంధాల శాఖాధికారి శ్రీ ఎం. చంద్రశేఖరయ్య స్వాగతం పలికారు. టూరిజం శాఖవారు రాష్ట్రంలో పలు ప్రదేశాలలో యాత్రికుల సౌకర్యార్థము అతిథి గృహాలు నిర్మించుచున్నారనియు, నెల్లూరు జిల్లాలో మైపాడు గ్రామంలో లోగడ సర్వ వసతులతో యాత్రికుల సౌకర్యముకొరకు ఒక అతిథి గృహం నిర్మించబడినదనీ, ప్రస్తుతము తూపిలి పాలెం గ్రామంలో సముద్ర తీరాన అతిథిగృహము కట్టబడినదని తెలియజేశారు.

గూడూరు శాసనసభ్యులు శ్రీ పట్టా ప్రకాశరావు మాట్లాడుతూ గ్రహణులసంధ్యమున నెల్లూరు జిల్లా పలు ప్రాంతముల నుండి వెక్కు మంది సముద్ర స్నానము కొరకు తూపిలి పాలెం గ్రామం నందర్శించడం జరుగుచున్నదనీ యాత్రికులు ఉండుటకు వీలుగా యుచ్చుట అతిథి గృహము నిర్మాణం జరిగిందనీ, ఇచా గ్రామంలో బలహీన వర్గాలకు చెందిన వెన్నవారు అధిక సంఖ్యలో ఉన్నారనీ, వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడగలమని హామీ యిచ్చారు.

రెవెన్యూ మంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి గారు తన ఉపన్యాసములో రాష్ట్ర ప్రభుత్వము టూరిజం శాఖ ఆధ్వర్యమున వివేక యాత్ర స్థలాల అభివృద్ధికి కృషి చేయుచున్నదని, ఆరవ ప్రణాళిక కాలములో అధికనిధులను యాత్రా స్థలాల అభివృద్ధికి కేటాయించనున్నదని విదేశములనుండి వచ్చేయాత్రికులకు ఆకర్షణీయంగా విశ్రాంతి వినోద, విజ్ఞాన దాయకంగా ఉండునట్లు ముఖ్యమైన యాత్రా ప్రాంతాలలో అతిథి గృహాలను నిర్మించవలసిన ఆవశ్యకత ఉన్నదని ప్రాచీన సంస్కృతి కళలను ప్రతిబింబించునట్లు యాత్రా స్థలాలను రూపొందించాలనీ అన్నారు. విదేశీయులు సందర్శించుటకు వీలుగా అన్ని వసతులను కలుగచేయవలసి ఉన్నదని పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా కృష్ణ పట్నం రేవును అభివృద్ధి పరచుటకు 7కోట్ల రూపాయలు మంజూరైనదని అంతే కాకుండా 15కోట్ల వ్యయంతో ఇచ్చట ఒక పోర్టును నిర్మించాలని ప్రభుత్వం సంకల్పించినదని తెలియజేశారు.

తూపిలిపాలెం గ్రామంలోని ప్రజలు బలహీన వర్గాలకు చెందిన వారనియు, వారి అభ్యున్నతికి సమగ్ర అభివృద్ధి పథకములు అమలు జరుపబడునని హామీ యిచ్చారు.

ఇచ్చట మంచి నీటి వసతికొరకు రెండు బావులు వెంటనే త్రవ్వించాలని జిల్లా అధికారులను మంత్రి కోరారు.

ఈ గ్రామములో ఒక వైద్యశాలనుకూడా ఏర్పాటుచేయబడుటకుసహకరించెదనని చెప్పారు

క్రీయుతులు ఎన్. పద్మనాభరెడ్డికూడా ఉపన్యసించారు.

చికిత్స అనంతరం మళ్ళీ జైల్లో బెనజీర్ నిర్బంధం

కరాచి, ఏప్రిల్ 20 : మాజీ ప్రధాని భుట్టో కేసుకుసహకరించిన బెనజీర్ భుట్టోకు అస్పత్రిలో రక్తస్రావానికి చికిత్స జరిగిన తరువాత శనివారం నాడు మళ్ళీ సుక్కూర్ జైలుకు మార్చారు. ఈ విషయాన్ని ఆమె చెల్లెలు సనం భుట్టో తెలియజేసింది.

బెనజీర్‌ను సుక్కూర్ జైలు నుండి కరాచి జైలుకు గురువారం తీసుకు వెళ్లారు. శుక్రవారం నాడు ఆమెకు ఆపరేషన్ చేశారు.

కరాచి జైలులో నిర్బంధించబడిన తమ తల్లి నస్రత్ భుట్టోను బెనజీర్ కలుసుకునేందుకు అనుమతించ లేదని సనం భుట్టో తెలిపింది.

పాకిస్తానీ విమానాని హైజాక్ చేసిన ముగ్గురు అమె సోదరుడు అల్—జుల్ఫికర్ నాయకత్వం వహించాడన్న కారణంగా బెనజీర్‌ను మార్చిలో అరెస్టు చేయడం జరిగింది.

జర్నలిజంలో ప్రతిభావంతులకు అవార్డులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20 : జర్నలిజంలో అత్యంత ప్రతిభ, విశిష్ట ప్రదర్శించిన వారికి ఎనిమిది బహుమతులూ ఇవ్వడానికి అఖిలభారత వార్తాపత్రికల సంపాదకుల సమావేశం నిర్ణయించింది.

ఉత్తమ సంపాదకుడికి మూడు వేల రూపాయలు, ఉత్తమ మహిళా విలేఖరికి వెయ్య రూపాయల నగదు బహుమతి ఇవ్వనున్నట్లు సమావేశం ఒక ప్రకటనలో తెలియజేసింది.

ఇదిగాక గత సంవత్సరంలో అత్యుత్తమ వార్తాచిత్రం, సాంఘికాభివృద్ధికై ఉత్తమ కథ, ఉత్తమ అన్వేషణాత్మక కథ, అత్యుత్తమ కార్టూన్, మానవత ప్రతిబింబించే కథ రేడియో లేదా దూరదర్శన్‌లో ఉత్తమ ఫీచర్‌కై 500 రూపాయల వంతున నగదు బహుమతులను సమావేశం ప్రకటించింది.

వివిధ విశ్వవిద్యాలయాలలో జర్నలిజం కోర్సులో ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు పతకాలను కూడా ఇస్తారు. [హి.స.]

లండన్‌లో భారతీయ విద్యార్థి హత్య

లండన్, ఏప్రిల్ 20: సంతోష్‌సింగ్ గిల్ అనే భారతీయ విద్యార్థి [20] కత్తిపోట్లతో శనివారం ఇక్కడి ఆసుపత్రిలో మరణించాడు. ఇతడు కనెట్రీకి చెందినవాడు. 'స్కిన్‌హెడ్' అనే మనుషుల పోరాటంలో అతడు గాయపడ్డాడు.

సిటీ సెంటర్‌లో అతడు తన స్నేహితురాలితో ఉండగా "స్కిన్ హెడ్స్" మనుషులు అతనిని తరిమి, తన్ని పొడిచి పారిపోయారని కనెట్రీ పోలీస్ చీఫ్ సూపరింటెండెంటు శ్రీ జేమ్స్ బ్రౌన్ తెలియజేశారు. ఈ హత్య గురించి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారన్నారు.

పట్టాపగ్గే నరబలి!

జగదల్ పూర్, ఏప్రిల్ 19: పేరమ్మలను పట్టుకోవడంలో అరి తేరిన బిమల్ అనే పోలీసు జాగిలం ఒక నర బలి కేసును వెలుగులోకి తేవడమే కాకుండా హంతకులను కూడా పట్టి వేసింది.

జగదల్ పూర్ జిల్లాలోని రాణి దోంగ్రి గ్రామ,సమీపంలోని కాలువలోహారం రోజూ క్రితం పోలీసులకు ఒక వ్యక్తి అవయవాలు కనిపించాయి. ఒకటి, రెండు రోజులకు, మరో చోట పట్టి తల. రక్తసిక్తమయిన వస్త్రాలు కనిపించాయి. దానితో బిమల్‌ను రంగంలోకి దింపారు. కోహాయ్. రిందూ అనే ఇద్దర్ని అది పట్టి వేసింది. వారు నేరం అంగీకరించారు.

కోహాయ్‌ఆ గ్రామంలో అక్రమంగా కొంత భూమిని సాగు చేస్తున్నాడు. ఆ భూమికి తనకు పట్టా లభించినట్లయితే వరబలి ఇస్తానని అతడు మొక్కుకొన్నాడు. పట్టా లభించింది. ఒక రోజున ఆ గ్రామంలో ఒక అపరిచిత వ్యక్తి నడిచి వెళ్లడం కోహాయ్ చూచాడు. ఆ వ్యక్తిని చెమ్మగిలా మాటలలోకి దింపి తన వెంట తీసుకొని వెళ్లాడు. తన మిత్రుడు రిందూ సాయంతో ఆ వ్యక్తిని బలి యిచ్చాడు!

రామదాసు ఆరాధన ఉత్సవములు: బాలమురళీకృష్ణ సూచన

["ఆంధ్రపత్రిక" ప్రతినిధి]

గుంటూరు, ఏప్రిల్ 20 : ఆంధ్రప్రదేశ్ సంగీత అకాడమీ ఆధ్వర్యంలో డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ బుధవారం నాడు యిక్కడ శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శ్రీ భద్రాద్రి రామదాసు కీర్తనల ఉత్సవములో ప్రసంగిస్తూ నాగార్జున సాంస్కృతికకేంద్రంవారు ఆంధ్రప్రదేశ్‌లో మొట్ట మొదటిసారి ఇటువంటి ఉత్సవం నిర్వహించి ఇతర సంస్థలకు మార్గం చూపినవారవ్వారు. రామదాసు ఆరాధనోత్సవాలు కూడా జరుగవలెనని మాన్చించారు.

తాను గానసరిలో వాగ్గేయకారుల కీర్తనలు, స్వరజతులు పాడడంవల్ల 'పెద్దాయ' వుండి శ్రోతలకు ఆసక్తి వుంటుందని, ఇటువంటి ఉత్సవంలో ఒక్క భక్త కబీర్ పలు పాడి వెప్పించడం కష్టమేనన్నారు.

తాను సంగీత కచేరీలలో తమ రచించిన పాటలను పాడడంపై కొందరు చేస్తున్న విమర్శలు గురించి ఆయన ప్రస్తావించి త్యాగరాజస్వామి, రామదాసు, దీక్షితార్, వాగ్గేయకారులు వారువారు రచించిన కీర్తనలు గానం చెయ్యబడ్డే అవి అంతప్రజలలోకి వచ్చినవనీ తాను అంతటి మహనీయుల దరిదాపులకు రాక పోయినప్పటికీ వారికలే వ్రాసి పాడటం సబబేనన్నారు.

నాగార్జున సాంస్కృతిక కేంద్రనిర్వాహకులు డాక్టర్ బాలమురళీకృష్ణకు సన్మాన పత్రం సమర్పించారు. కేంద్ర స్థాపకుడు శ్రీ కె. ఎస్. ఆర్. ప్రసాదరావు స్వాగతం చెప్పారు. ఆ తర్వాత బాలమురళీ రామదాసు కీర్తనలు గానంచేసి శ్రోతలను తన్మయులను జేశారు.

'అభినవ త్యాగరాజు'

ఫిలిప్పీన్స్, కృష్ణంరాజాకబ్బరలో అనేక టీవీవారు బాలమురళిని సన్మానించి ఆయనకు అభినవ త్యాగరాజుగా వర్ణించారు.

ఆత్మకూరు ఆస్పత్రిలో పడకల సంఖ్య పెంచాలని విజ్ఞప్తి

కర్నూలు, ఏప్రిల్ 20: కర్నూలు జిల్లా ఆత్మకూరు తాలూకా ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించటానికి అనువుగా ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిని 10 పడకల ఆసుపత్రిగా రూపొందించేందుకు తక్షణ చర్యలు గైకొనాలని అక్కడి ప్రజలు విజ్ఞప్తి చేశారు.

దాదాపు 20 నెలలుగా లేడీ డాక్టరు స్పెషలిస్టులు, స్టాఫ్‌నర్సు లేకపోవడంపట్ల వివరం వ్యక్తం చేస్తూ తక్షణం వారిని నియమించాలని కోరారు.

ఆసుపత్రి నిర్మాణం కోసం ప్రజలు మూడున్నర ఎకరాల భూమిని సంపాదించగా, ఆత్మకూరు గ్రామ పంచాయితీ 50 వేల రూపాయలు, వివిధ గ్రామ పంచాయితీలు 40 వేల రూపాయలు విరాళమిచ్చినప్పటికీ ఈంతవరకు ఎటువంటి చర్యలూ గైకొనకపోవడం శోచనీయమని వారు అన్నారు.

ఆత్మకూరు పంచాయితీ బోర్డు భవనాలను ఖాళీ చేసి ఆసుపత్రిని వెంటనే ఆప్పగించాలని, కొన్ని సంవత్సరాల క్రితమే ప్రభుత్వం, ఆదేశించినప్పటికీ, పంచాయితీ బోర్డు ఖాళీ చెయ్యక పోవటాన్ని ప్రస్తావిస్తూ, ప్రభుత్వం తగిన చర్య గైకొనాలని వారు విజ్ఞప్తి చేశారు. [హి. స.]

—:o:—

పాతవైరంతో రాళ్లు విసిరి హత్య

కర్నూలు, ఏప్రిల్ 30

దూదేకుల మెయిదీన్ మరో ముగ్గురు కలసి ఇటీవల తమ ఇంటిప్రక్కన పైకి ఎక్కి ప్రక్కయింటి వాకిట్లో పడుకున్న వారిపై రాళ్లు విసరడంతో రామకృష్ణుడు అనే వ్యక్తి గాయాలతో మరణించాడు.

ఆ ప్రక్క ఇల్లు తిమ్మయ్య అనే వ్యక్తిదని తెలిసింది. ఈ ఘోరానికి మూల కారణం చిరకాలంగా ఉన్న వివాదమేనని తెలిసింది. ఆళ్ళగడ్డ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. [హి. స.]

12 నెలలుగా డాక్టరులేని అప్పుకు అనుపత్రి

కర్నూలు, ఏప్రిల్ 20: బనగానపల్లి తాలూకా అప్పుకు గ్రామంలోని లోకల్ ఫండ్ డిస్పెన్సరీలో 12 నెలలుగా డాక్టరు లేక ప్రజలు వైద్య సౌకర్యాల కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారని యువజన కాంగ్రెస్ (ఐ) ఒక ప్రకటనలో తెలియ జేసింది. ఈ గ్రామంలో 10 వేల మంది ప్రజలు కలరని, చుట్టు ప్రక్కల గల 30 గ్రామాల ప్రజలు కూడా వైద్య సౌకర్యాల కోసం ఈ ఆసుపత్రి మీద ఆధారపడి వున్నారని పేర్కొన్నది. ఈ ఆస్పత్రి లో కంపౌండరు కూడా లేడని తెలిసింది. ఈ ఆసుపత్రిలో కనిన వైద్య సౌకర్యాలు పొందటికి పోవడంలో 30 గ్రామాల ప్రజలు 25 కి. మీ. దూరంలోని బనగానపల్లికో గల ఆస్పత్రికి వెళుతున్నారని తెలియ జేసింది. ఈ కరువు పరిస్థితిలో ప్రజలు అంత దూరం వెళ్లలంటే ఎన్నో కష్టాలకు గురి అవుతున్నారని యువజన కాంగ్రెసు (ఐ) పేర్కొన్నది.

ఈ ఆసుపత్రి పరిస్థితిని గురించి ప్రభుత్వానికి ఎన్నో సార్లు విన్నవించుకున్నా నేటి వరకు ఎటువంటి అభివృద్ధి చర్యలు తీసుకోలేదని యువజన కాంగ్రెసు (ఐ) కన్వీనరు శ్రీ చల్లా విజయ భాస్కర రెడ్డి తెలియజేశారు.

ఈ ఆస్పత్రి పరిస్థితిని మెరుగు పరచాలని, ఒక ఎం. బి. బి. ఎస్. డాక్టరును, తదితర సిబ్బందిని నియమించాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

మద్దికెరలో శ్రీరామనవమి వేడుకలు

కర్నూలు జిల్లా మద్దికెరలోని రామాలయంలో ఈ నెల 12 న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించబడింది. మధ్యాహ్నము అన్నదానం, సాయంత్రం శ్రీ సీతారాముల విగ్రహాలు వూరేగింపు జరుపబడింది. రాత్రి హరి కథా కాలక్షేపం నిర్వహించబడింది.

రంగారెడ్డి జిల్లాలో దుర్భిక్షపనుల తీరు: జనతా అసంతృప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 20 : రంగారెడ్డి జిల్లాలో దుర్భిక్ష నివారణ పనులు చాలా అసంతృప్తి కరంగా వున్నాయని జనతా పార్టీ భాగ్య నగర శాఖ కార్యదర్శి సభ్యుడు శ్రీ పి. గోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దుర్భిక్ష పనులకు మంజూరైన డబ్బును ఖర్చు చేసినట్లు కాని అసలు జరగింది కొద్దిమాత్రమనల ఆయన ఆరోపించారు. దుర్భిక్ష పనుని క్రింద వేసిన గొట్టపు బావులు చాలా పనుటకు పని చేయడం లేదని తెలిపారు.

వికారాబాద్, మార్పల్లి, చేవెళ్ల వగైరా తాలూకాలలో 160 గ్రామాలు వున్నాయని, ఈ గ్రామాలలో ప్రజలు 2 నుండి 5 కి. మీ.వెళ్లి మంచినీరు తెచ్చుకుంటున్నారని ఆయన తెలిపారు.

నీటి ఎద్దడి గల ప్రాంతాలలోనాలాక్ల ద్వారా మంచినీరు సరఫరా చేస్తున్నట్లు ప్రభుత్వ ఎఱు గ్రామం సన్నాయి చేస్తున్నట్లు కలెక్టరు ఇటువల ప్రకటించారని జనతా పార్టీ. రెండు రోజుల పర్యటనలో ఒక గ్రామంలో మంచినీరు లేదా ఎటు గ్రామం సరఫరా కాకపోవడం తాను చూశానని శ్రీ గోపాల్ రెడ్డి చెప్పారు.

ఆస్పత్రుల్లో రికార్డులు

బెంగుళూరు, ఏప్రిల్ 20: మూడు ప్రభుత్వ ఆస్పత్రులలోనూ ప్రతి రోజూ సుప్రభాత సమయంలో భక్తిగీతాల రికార్డులు పెట్టాలని కర్నాటక ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి శ్రీ అబ్దుల్ నజీర్ ఈ విషయం తెలియజేస్తూ, ఈ ఆస్పత్రులలో రోగులను మేల్కొలుపుతూ శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం రికార్డును తొలుత గానం చేయిస్తామని, ఆపరువాత ఇతర భక్తి గీతాల రికార్డులు ప్రారంభమవుతాయని చెప్పారు.

ఇవిగాకుండా రోజూ మధ్యాహ్నం దేశ విద్యాబోధన కూడా చేపడతామని అంటూ, మన కార్యక్రమం కేవలం మహిళలనే దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేస్తున్నామని, విద్యాబోధన పిల్లలకు ఏర్పాటు చేశామని చెప్పారు. [హి.స.]

భక్తిగీతాలు తలసరి రాబడి కువైట్‌కు ప్రథమస్థానం

లండన్, ఏప్రిల్ 20: ప్రపంచంలోని సంపన్న దేశాలన్నిటిలోకి కువైట్‌కు ప్రథమస్థానం లభించింది. 1978లో కువైట్‌లో తలసరి రాబడి 15790 డాలర్లు అని ప్రపంచ బాంకు తెల్పింది.

అతి పేద దేశాలైన 36 దేశాలలోభారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లు ఉన్నాయి. ఈ దేశాలలో తలసరి ఆదాయం 300డాలర్లకన్న తక్కువ.

సంపన్న దేశాలలో ద్వితీయ స్థానం కతర్‌కు లభిస్తున్నది. ఈ దేశంలోని తలసరి ఆదాయం 15050 డాలర్లు. ఎమిరేట్

ప్రొద్దుటూరు పాలపొడి ఫాక్టరీలో పనిస్తంభన

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 20

పాల సరఫరా లేకపోవడంతో ప్రొద్దుటూరులోని పాల ఉత్పత్తుల కర్మాగారంలో ఈ నెల 8వ తేదీనుండి పని స్తంభించిపోయింది.

తమిళనాడు నుండి ప్రతి రోజు సుమారు 70 వేల లీటర్ల పాలు చిత్తూరుకు వస్తున్నాయి. చిత్తూరు జిల్లానుండి దాదాపు 50 వేల లీటర్ల పాలు ప్రతిరోజు ప్రొద్దుటూరు పాల ఉత్పత్తుల కర్మాగారానికి వస్తున్నాయి. అయితే తమిళనాడులో స్థానిక అవసరాల దృష్ట్యా మద్రాసు నుంచి చిత్తూరుకు వచ్చేపాలు ఈనెల మొదటినుండి రావడం లేదు. రాయలసీమ ప్రాంతంలో పాల సేకరణ ధరను పెంచాలని కోరుతూ పాల ఉత్పత్తి దారులు ఈనెల 6వ తేదీనుండి నిరవధిక సమ్మె జరుపడంతో చిత్తూరునుండి ఇక్కడకు పాలు అందిక ఈ కర్మాగారంలో తయారయ్యే పిల్లల ఆహారం విజయ స్ప్రే ఉత్పత్తి నిలిచిపోనుంది. ఈ కర్మాగారంలో రోజుకు ప్రస్తుతం 8 నుండి 10 టన్నుల విజయా స్ప్రే ఉత్పత్తి అయ్యేది.

రాయలసీమ ప్రాంతంలో పాల ఉత్పత్తి దారుల సమ్మెను దృష్టి తెలుసుకోనేందుకు హైదరాబాదు నుండి పత్రికా ప్రతినిధుల బృందం కర్నూలు జిల్లాలోని పంచలింగాల, బస్తిపాడు, చిన్నటేకూరు, బుజనూరు, దీబగుంట్ల, వెంకటాపురం గ్రామాలు, కడప జిల్లాలోని గుడిపాడు గ్రామం ప్రొద్దుటూరు సందర్శించారు.

పాల ఉత్పత్తి దారులకు గిట్టుబాటు ధరను ఇవ్వని పక్షంలో పాల వాహనాలు పోయే రోడ్లపై అడ్డంకులు పెట్టడమే కాకుండా, సమ్మెను తీవ్రతరం చేస్తామని రాయలసీమ పాల ఉత్పత్తి దార్ల సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ ఎం. వెంకటేశ్వర రెడ్డి హెచ్చరించారు.

పాల సేకరణ ధరను నిర్ధారించడంలో రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ ఏకపక్ష నిర్ణయం చేస్తోందనీ, ఈ విషయంలో ఉత్పత్తి దార్లు ప్రతినిధులతో చర్చించాలని ఆయన కోరారు. సమ్మెను గూర్చి ఈ ప్రాంతంలోని డెయిరీ అధికారులు సరైన అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు.

సమ్మె విషయమై ఉత్పత్తి దార్లు భిన్నాభిప్రాయాలతో ఉన్నారు. ఎస్. ఎస్. ఎస్. శాంత గతిలో విధంగా ఉంచి, కొత్త ధరలను అమలు చేయాలని కొందరు కోరుతుండగా, ప్రభుత్వం ప్రకటించిన కొత్త ధరలు తమకు తెలియవని మరి కొందరు చెప్పారు. గ్రామాలలోని పాల సేకరణ కేంద్రాల వద్ద గల నాయకులు తమకు సరైన ధర ఇవ్వడం లేదనీ, కొందరు ఫిర్యాదు చేయగా, డెయిరీలలోనే అవకతవకలు జరుగుతున్నాయని మరి కొందరు ఆరోపిస్తున్నారు. అయితే ఉత్పత్తి అయ్యే పాలను వాడ్జిగ చేసుకుని, చెన్న, నెల్లూ, అమ్ముకుంటే సరిపోతుందని వారు వాదిస్తున్నారు. కొందరు ప్రైవేట్ వ్యాపారులకు పాలను సప్లై చేస్తుండగా, వారు సక్రమంగా డబ్బులివ్వరనే భయంతో వారికి పాలను అమ్మడానికి మరి కొందరు వెనుకంజ వేస్తున్నారు.

అయితే బ్యాంకులనుండి రుణాల ద్వారా పశువులను కొనుగోలు చేసుకున్నవారు డెయిరికి పాలను సప్లయ్ చేసి తమ రుణాలను తీర్చు కుందామనీ, పేద, సన్నకారు రైతులు తహతహ పడుతున్నారు. అయితే గ్రామ పెద్దలకు భయపడి పాలను డెయిరికి ఇవ్వలేక పోతున్నట్లు తెలుస్తోంది.

నంద్యాల సమీపంలోని బొమ్మలసత్రం వద్ద ఉత్పత్తి దారుల నాయకుడు పాలధర పెంచినా, పెంచకపోయినా పాలను సప్లై చేస్తానని ఎత్రికల వారికి చెప్పారు. అక్కడే ఉన్న మరో ఉత్పత్తిదారు ఈ సమ్మె ప్రారంభం నాటినుండ రైతులు మజ్జిగ తాగుతూ, చెన్న, నెల్లూ, అమ్ముకుంటూ హాయిగా ఉన్నారనీ, ధర పెంచేవరకూ పాలను డెయిరికి సప్లై చేయమని ఖండితంగా చెప్పారు. ఏట్టణ ప్రాంతాలలో ప్రైవేట్ వ్యాపారులు పాలను కొంటున్నప్పటికీ, అనేక గ్రామాలలో మార్కెట్ సౌకర్యాలు లేక మధ్య, సన్నకారు రైతులు ఈ సమ్మె వల్ల నష్టపోతున్నారనే చెప్పాలి.

పుష్పంనుండి పాలను అమ్ముకునే బ్రతకడం లేదనీ, పాల సేకరణ ధర పెంచే వరకూ సమ్మె విరమించేది లేదని కడప జిల్లాలోని గుడిపాడు గ్రామనివాసి శ్రీ విజయ మునిరెడ్డి ఖచ్చితంగా చెప్పారు.

వర్ధమానదేశాల సహాయానికై త్వరలో కొత్త బాంకు ఏర్పాటు

వియన్నా, ఏప్రిల్ 20: వర్ధమాన దేశాలకు సహాయపడేనిమిత్తం త్వరలో కొత్త అంతర్జాతీయ బాంకు ఒకటి ఏర్పాటుకానున్నట్లు. అయితే వచ్చే నెలలో జరగనున్న ఐక్యరాజ్య సమితి పారిశ్రామిక కాభివృద్ధి సంస్థ (యునిడో) ఇందుకు అంగీకరించాల్సి ఉంటుంది.

ఈ బంకును అంతర్జాతీయ పారిశ్రామికాభివృద్ధి బాంకు అని పిలుస్తారు. వర్ధమాన దేశాలు వాటి పారిశ్రామిక లక్ష్యాలు సాధించేందుకు ఆర్థికంగా ఇది సహాయపడుతుంది. సమష్టిగా పరిశ్రమల ఏర్పాటు, పారిశ్రామికోత్పత్తుల ఎగుమతికి ఆర్థిక సహాయాన్ని అందించడానికి తోడ్పడుతుంది.

ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకూ చెందిన 45 దేశాల సభ్యత్వం గల యునిడో బోర్డు మీటింగ్ జరిగే మూడు వారాల సమావేశంలో ఈ బంకు ఏర్పాటు గురించిన ప్రతిపాదను పరిశీలిస్తుంది.

ఈ బాంకు ఏర్పాటు చేయాలన్న సూచనను అంతర్జాతీయ ఆర్థిక నిపుణులు 18 మంది గట్టిగా బలపరిచారు. 20 వ శతాబ్దంలో ప్రపంచ పారిశ్రామికోత్పత్తిలో 25 శాతం ఉత్పత్తిని సాధించాలన్న లక్ష్యాన్ని వర్ధమాన దేశాలు చేరుకోడానికి ఆర్థిక నిపుణుల సమకూర్చి విషయం పరిశీలించేందుకు వీరు ఈ నెలారంభంలో రెండవ సారి ఇక్కడ సమావేశమైనారు.

యునిడో లెక్కలను బట్టి ప్రపంచ పారిశ్రామిక ఉత్పత్తిలో వర్ధమాన దేశాల వాటా ప్రస్తుతం 10.9 శాతానికి మించి లేదు.

మంత్రి గైర్ హాజర్ పై రాజ్యసభలో రభస

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20:

న్యాయశాఖమంత్రి శ్రీ పి. శివశంకర్ రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో సభలో లేకపోవడంతో అరగంటకాలం వ్యవధాలయింది. ఏమి సాగలేదు.

శ్రీ శివశంకర్ తరువాత అడిగే ప్రశ్నలు, ఉపప్రశ్న లన్నింటికీ సమాధానం చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీ భరాజ బి.పాటిల్ చెప్పినా ఏట్టించుకోకుండా, ఆ విషయమై సవివరణ తీర్మానం ఒకదానిని చర్చకు ఆమోదించాలంటూ సభాధ్యక్షులు తరువాతి ప్రశ్నను తీసుకున్నారు.

ఆ తరువాత సవివరణ తీర్మానాన్ని చర్చకు ఆమోదించినందున ఒక ప్రశ్నను వాయిదా వేయవచ్చునా అనే అంశంపై సభలో 20 నిమిషాలు చర్చ జరిగింది. సోగేంద్రభర్మ (సి. పి. ఐ.) అడిగిన ప్రశ్నను సభముందుకు వచ్చినప్పుడు శ్రీ పి టిల్ సమాధానం చెప్పయత్నించారు. అయితే ఆయన సమాధానం ప్రతిపక్ష సభ్యులకు సంతృప్తి కలిగించలేదు. మంత్రి వచ్చేదాకా ఆ ప్రశ్నను వాయిదా వేయాలని కోరారు.

తమ శాఖకు సంబంధించిన ప్రశ్నలు ప్రస్తావనకు వచ్చినప్పుడు మంత్రులు సభలో ఉండాలన్న మర్యాదను పాటించాలని సభాపతి శ్రీ హిదయతుల్లా దృష్టికి శ్రీ కె. సి. పంత్ తీసుకు వచ్చారు.

కర్నూలు హాస్పిటల్‌లో హౌస్‌సర్జన్ల సమ్మె

కర్నూలు, ఏప్రిల్ 20

కర్నూలు జనరల్ హాస్పిటల్‌కు చెందిన దాదాపు 250 మంది హౌస్ సర్జన్లు సోమవారంనాడు ఆకస్మికంగా సమ్మె జరిపారు.

అనంతపురం హాస్పిటల్లో పని చేస్తున్న హౌస్ సర్జన్ డా. జగదీష్‌పై ఒకరోగి చేసిన తిప్పుడు ఫిర్యాదు ఆధారంగా అనంతపురం హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్ సూపరింటెండెంట్ తీసుకున్న చర్యకు నిరసనగా ఈ సమ్మె జరిగింది.

డాక్టర్ జగదీష్ ఇంటర్నీకాలాన్ని అర్ధాంతరంగా ముగింపు చేస్తూ జారీ చేసిన ఉత్తర్వును ఉపసంహరించుకోని పక్షంలో ఆందోళనను ఉధృతం చేయగలమనీ, రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ డాక్టర్లు ఈ సమ్మెలో పాల్గొనగలరనీ ఆంధ్రప్రదేశ్ జూనియర్ డాక్టర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు డా.రవి, డాక్టర్ వెంకటరావు ఒక సంయుక్త ప్రకటనలో హెచ్చరించారు.

మేలో ముజీబ్ కుమార్తె బంగ్లాదేశ్ ప్రయాణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20:

మే నెల మొదట్లో తాము బాంగ్లాదేశ్ వెడుతున్నట్లు షేక్ హసీనా వజీద్ చెప్పారు. ఈ నెల 28 న తాము స్వదేశానికి వస్తున్నట్లు ఢాకాలో వెలువడిన వార్తలను ఆమె ఖండించారు.

షేక్ హసీనా బంగబంధు షేక్ ముజిబుర్ రహమాన్ కుమార్తె. బాంగ్లాదేశ్‌లోని ప్రతిపక్షాలలో పెద్దదైన అవామీలీగ్ అధ్యక్షురాలుగా ఆమె ఎన్నికయినారు. తమ పార్టీని పునర్వ్యవస్థీకరించేందుకే తాము తమ దేశానికి వెడుతున్నామన్నారు.

ఇరుగుపొరుగు దేశాలైన భారత్, బాంగ్లాదేశాల మధ్య స్నేహ సంబంధాలు మరింత బలపడాలని ఆమె ఆకాంక్షించారు.

ప్రకృతి బీభత్సాలు సృష్టించే పరిస్థితుల నెదుర్కోవడానికి కేంద్ర సంస్థ ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20:

తుఫానులు, మొండిగ ప్రకృతి బీభత్సాలు సృష్టించే పరిస్థితుల నెదుర్కోవడానికి ఒక కేంద్ర సంస్థ త్వరలో ఏర్పాటు కావచ్చని వ్యవసాయ మంత్రి శ్రీ రావు బీరేంద్ర సింగ్ లోక్ సభలో సూచించారు..

ప్రణాళికా సంఘం ఆ విధంగా ఆలోచిస్తున్నట్లు శ్రీ రావు ఒక సవివరణ తీర్మానానికి సమాధానంగా చెప్పారు.ఒరిస్సాలో 17వ తేదీన సంభవించిన తుఫానుపై ఆ తీర్మానాన్ని శ్రీ కె. పి. సింగ్ దేవ్, శ్రీ ఎం. సి. దాగా, (కాంగ్రెస్-ఐ) శ్రీ చిత్తా బాసు (సి. పి. ఎం.) శ్రీ బి పి సాహేబ్ పరులేకర్ (జ) ప్రభృతి పాల్గొన్నారు.

ఒరిస్సా తుఫానులో 35 మంది మరణించారని, ఇప్పటికి 32 శవాలు దొరికాయని, తెలిపారు. ఇంకా 200 మంది గాయపడ్డారు. సమారు 3 వేలమంది కష్ట నష్టాలకు గురయ్యారు. గాయపడిన వారిని సమీపం లస్పత్రులలో చేర్చారు. ఒక కేంద్ర బృందం త్వరలో అక్కడకు వెళ్ళి నష్టాలను మదింపు చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం కోరిన సహాయం గురించి పరిశీలిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశంలో ఇటువంటి ఆపద సమయాలలో బాధితులకు గాను రు.871 లక్షలున్నది. సైక్లోన్స్ కమీషన్ అవార్డు ప్రకారం ఈ నిధులు కేటాయించబడ్డాయి. అయినా మరింత నిధి రాబట్టడానికి ఇది ఆటంకం కారాదు.

మృతుల కుటుంబాలకు ఇచ్చే రు. 1500 సహాయం చాలదు. అయినా ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి ఏలాంటి ఆదేశము ఇవ్వ దలచ లేదు. తుఫానుల గురించి ముందు హెచ్చరికలు చేయడం భారత్‌లోనే గాక, జపాన్, అమెరికా, వంటి దేశాలలోకూడా సాధ్యం కాదు. కలకత్తాలోని వాతావరణ కేంద్రం ముందుగా కొద్దిపాటి సమాచారం ఇచ్చింది. ఈతూర్పు ప్రాంతంలో తుఫానులు తరచు సంభవిస్తూనే వుంటాయి అని మినహించారు.

— ○ —

మేనల్లుని పెళ్లికి ప్రధాని హాజరు

బొంబాయి, ఏప్రిల్ 20:

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఆదివారం సాయంత్రం దక్షిణ బొంబాయిలో తమ మేనల్లుడు శ్రీ పార్థివ్ ఏటేల్ వివాహానికి హాజరైనారు.

శ్రీ రాజీవ్ గాంధి, ఆయన భార్య సోనియా, శ్రీమతి మేనకాగాంధి కూడా వివాహానికి హాజరైన వారిలో ఉన్నారు.

ఉపసంహరించబడిన ఎం.ఎల్.ఏ.ల ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 20:

పరిపాలనా సౌకర్యాలరీత్యా, కార్యకార్యత లోను ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వంతో సహకరించడానికి నలుగురు ఇం కాం శాసనసభ్యులు మినహించారు.

కష్ట సుఖాలలో శ్రీమతి గాంధికి అండగా నిల్చిన 190 మంది శాసనసభ్యులను కాదని, పార్టీ ఫిరాయింపుదార్లకు మంత్రిపదవులలో అగ్రతాంబూలం ఇచ్చారని ఇం కాం శాసనసభ్యులు శ్రీ ఎం రామచంద్రారెడ్డి, శ్రీ డి. సురేందర్‌రావు, శ్రీ ఎస్. కొండయ్య, శ్రీ డి. వెంకట్‌రావు నిందించారు. జూలై నుంచి నల్గిన శ్రీ ప్రభాకరరెడ్డి, శ్రీ అయ్యపురెడ్డి, కాంగ్రెస్ (అర్స్) నుంచి వచ్చిన శ్రీ రోశయ్య శ్రీ నేదురోలు హనుమయ్యలకు ముఖ్యమైన మంత్రి పదవులు ఇచ్చారని వారు ఆదివారం ఇక్కడ విలేకరుల గోష్ఠిలో ఫిర్యాదుచేశారు.

మంత్రివర్గంలోను, కాంగ్రెస్‌ఐ అధ్యక్షుల నియామకంలోను తెలంగాణా వారికి ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని, 2 లేదా 3 దామాషా సూత్రం నిర్లక్ష్యం చేశారని వారు అన్నారు. తమకు దాదాపు 60 మంది శాసనసభ్యుల మద్దతు వుందని వారు చెప్పుకున్నారు.

శ్రీ అంజయ్య ప్రభుత్వంలో అవినీతి పెచ్చరిల్లిందని, ప్రభుత్వం పనితీరు సిగ్గుమాలినదని వారు చెప్పారు.

డాక్టర్ చెన్నారెడ్డిలాగే శ్రీ అంజయ్య కూడా ఒక దుష్టముటా చేతుల్లో చిక్కుకున్నాడని, ముఖ్యమంత్రిని కలుసుకోవాలంటే శాసనసభ్యులకు కూడా గడువుగా వుందని అన్నారు.

డాక్టర్ చెన్నారెడ్డి పిల్లిని తానాడిస్తే, పరిపాలన అంటూ ఒకటి వుందంటే ప్రస్తుతం అది కూడా లేదని చెప్పారు.

శ్రీ అంజయ్య పాలన వల్ల పార్టీ ప్రతిష్ఠ దెబ్బ తిన్నదనడానికి, ఉప ఎన్నికల ఫలితాలు నిదర్శనమని శ్రీవారు. పరిస్థితి చక్కదిద్దకపోతే ఎంచాయితీ ఎన్నికలలో ఇం కాం. అభ్యర్థులు వోడడం ఖాయమని, ఈ విషయం పార్టీ అధిష్ఠాన వర్గానికి తెలిపామని వారు చెప్పారు.

నాయకత్వ మార్పు తాము కోరడం తప్పని అన్నారు. ముఖ్యమంత్రిని వారు ఆరువేలు గడువు ఇచ్చారు.

మంత్రివర్గంలో అన్ని ప్రాంతాలకు సమాన ప్రాతినిధ్యం ఇవ్వకపోతే మరో పార్టీలు ఉద్యమం తలెత్తే ప్రమాదం వుందని వారు హెచ్చరించారు.

శ్రీ అంజయ్య విధానాలు నచ్చక స్టేట్ సైన్స్ కాన్ఫరెన్స్ డైరక్టర్ పదవికి తాను రాజీనామా చేశానని శ్రీ రామచంద్రారెడ్డి తెలిపారు.

లా మార్క్ సిద్ధాంతం తప్పు కాదా?

రెగ్ గోర్డిన్‌స్కీ, టెడిస్టీల్ అనే ఇద్దరు శాస్త్రజ్ఞులు సేవర్ అనే సుప్రసిద్ధ విజ్ఞాన ఎత్రికకి తాము చేసిన ఒకప్రయోగం పలితాలని గురించి రాశారు.

కొన్ని ఎలుకలకి వాట వివిధ వయసులలో బయటనుంచి జీవకణాలని కొన్నిటిని ఎక్కించారు ఇంజెక్షన్‌ల ద్వారా.

సాధారణంగా ఇటువంటిబయటి సరుకుని జీవులలో ఉండే రక్షణ వ్యవస్థ [ఇమ్యూన్ సిస్టమ్] వాశనం చేస్తూ ఉంటుంది.ఎలుక పిల్లలకి బాగా చిన్నవుడే,అంటే వాట రక్షణ వ్యవస్థలు పెరగక ముందే ఇంజెక్షన్‌లు ఇవ్వటం వలన ఈ బయటి కణాలని రక్షించే ఇతర అవరోధ కణాలు [సప్రెసర్ సెల్స్] సృష్టింప బడినాయట.

అవరోధ కణాలున్న ఎలుకల సంతానం కొన్నిటికి కూడా వరోధకణాలు ఉన్నాయని ఇద్దరు పరిశోధకులూ కనుగొన్నారు.

సుప్రసిద్ధ జీవ శాస్త్రజ్ఞుడు జాన్ బాప్టిస్ట్ లామార్క్ [1744—1829] ఒక జీవి జీవితకాలంలో అలవడిన గుణాలు ఆజీవి సంతానానికి సంక్రమించగలవనిఅన్నాడు. ఈ సిద్ధాంతాన్ని ఇప్పటి శాస్త్రజ్ఞులు ఒప్పుకోరు.

(కొన్ని దశాబ్దాల కింద కామరన్ అనే ఒక ఆస్ట్రేలియా జంతు శాస్త్రజ్ఞుడు ఒకజాతి కప్పలో ఈరకం సంక్రమణ ఉందని అంటే, అతన్ని ఇతర శాస్త్రజ్ఞులు నిశితంగా ఖండించారు. అతను వారి విమర్శని సహించలేక ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రభుత్వాలు సోవియట్ శాస్త్రవేత్తలు లైసెంకో ఉదంతం అందరికీ తెలిసిందే.)

సేవర్ పత్రికవారే శ్రీయుతులు గోర్డిన్‌స్కీ, స్టీల్‌ల ప్రయోగాన్ని శంకిస్తున్నట్లు తోస్తుంది. వీరిద్దరి వ్యాసాన్ని శంకిస్తూ ఒక రచన ఒకటి వ్యాసంతోబాటు ఎడిచింది.

(డిస్కవర్— ఎత్రిక వార్త)

కాడు పొమ్మంది

అమరావతి, ఏప్రిల్ 20: మరణించిన ఒక వ్యక్తి చట్టున బ్రతికి కూచుని అందర్నీ సంభ్రమాశ్చర్యాల్లో ముంచెత్తిన సంఘటన ఒకటి ఇక్కడ జరిగింది.

వో 80 ఏళ్ల వృద్ధుడు మరణించినట్లు డాక్టర్ ప్రకటించారు. ఏడుపులూ పెడబొబ్బలు వగైరా లన్నీ అయిపోయాయి.

"ఆవని (?) బంధువులు స్మశానానికి తీసుకు వెళ్లబోతూండగా ఏ డెమొంచి ఉగ్గుసలేచి కూచున్నాడు. ఈ ముసలాయనికి నిస్సృహ తప్పింది. బంధువులు వెళ్ళి డాక్టర్ని పిలుచుకు వచ్చారు. ఆయన పరీక్షచేసి మరణించినట్లు ప్రకటించారు. అంత్యక్రియలు జరుపడానికి అన్ని ఏర్పాట్లూ చేశారు. తీరా తీసుకు వెళ్ళబోతూండగా ఆయన లేవాడు. కట్టు విప్పక లేచి కూచున్నాడు. దాంతో బంధు మిత్రులంతా ఆనందంతో పొంగిపోయారు. ప్రాణాన్ని నొక్కిచ్చినందుకు దేవుడికి శతవిధాల మొక్కుతున్నారు.

రాష్ట్రంలో వజ్రాల వేట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

ఆంధ్రప్రదేశ్, మధ్య ప్రదేశ్‌లలోవజ్రాల అన్వేషణ మరింత చురుకుగా సాగేదానికి మూడేండ్ల కార్య క్రమాన్ని కేంద్రం రూపొందించింది. వేర్వేరు రకాల వజ్రాలు ఎక్కడెకరాడ లభించేదీ, వాటి మూలస్థానం ఏది, అనే విషయాలు కనుగొని ఆ వజ్రాల నిలువలను మదింపు చేయడం ఈ కార్యక్రమం లక్ష్యంగా చెప్పబడుచున్నది.

ఈనాటికి పూర్వ దర్యుక ప్రస్తుత భారత భూగర్భ సర్వే విభాగానికి అప్పగించబడింది. ఖనిజాల అన్వేషణ సంస్థకు [డ్రిల్లింగ్, పిట్టింగ్, గనుల అన్వేషణ బాధ్యత అప్పగిస్తున్నారు. మచ్చుకు కొన్ని వజ్రాల ప్రాసెసింగ్, పరిశీలన మదింపు జాతీయ ఖనిజాల అభివృద్ధి సంస్థకు అప్పగించబడింది.

మధ్య ప్రదేశ్‌లోని పన్నా ప్రాంతంలో వజ్రపు గనుల అన్వేషణ దీర్ఘకాలంగా సాగుతున్నది. వజ్రకరూరు వద్ద మూడు వజ్రాలు దొరకడంతో ఆంధ్రప్రదేశ్ కూడా చేర్చబడింది. మధ్య ప్రదేశ్‌లోని సహిడెన్, హెచ్తూర్ పూర్ ప్రాంతాలలోను, ఆంధ్రప్రదేశ్‌లోని ముని మడుగు ప్రాంతంలోను డ్రిల్లింగ్, పిట్టింగ్ పనులు ఇప్పటికే ప్రారంభమయాయి. ప్రాసెసింగ్ ఎని తరువాత చేపట్టబడుతుంది. లోగా ఈ ఏడాది మధ్యలో ప్రాసెసింగ్ కర్మాగారం స్థాపన జరుగు తుంది. మధ్యప్రదేశ్‌లో డ్రిల్లింగ్, త్రవ్వకం ప్రాసెసింగ్ పనులకు ప్రభుత్వం రు. 251 లక్షలు మంజూరు చేసింది. మధ్యప్రదేశ్‌లో 90 కి. మీ పొడవు, 15 నుంచి 30 కిం. మీ. వెడల్పు గల ప్రాంతంలో కెరాయుయా— ఇత్యాదుండారియా మధ్య వజ్రాలు లభిస్తాయి. ఆంధ్రలో వజ్రకరూరు వద్ద, మునిమడుగు వద్ద లభిస్తాయి.

మధ్యప్రదేశ్‌లోని జీరో ప్రాంతం గనులలో 100 టన్నులకు 40 క్యారట్ల వజ్రం దొరుకుతుంది. బగాయిన్ నది వెంటగల ప్రాంతంలో 115182 క్యారట్ల వజ్రపు నిక్షేపాలున్నట్లు తెలుస్తున్నది.

బంగారంపై కాకికి మోజు

సేలం, ఏప్రిల్ 20 :

బంగారం కోసం మహిళలు సంబరపడటం సహజమే. కాని పక్షి కూడా మోజు పడటమే విచిత్రం. ఈ విచిత్ర ఉదంతం సేలంలో రెండు రోజుల క్రితం జరిగింది.

ఆమె పేరు ప్రేమావతి. ఆమె తమ ఇంట్లో స్నానం చేయబోతూ తన మెడలోని బంగారు గొలుసును ప్రక్కనే పెట్టింది. అది చూసిన ఒక కాకి లుమాంతం ముక్కుతో తీసుకొని రయ్యనని ఎగిరింది. ఈ విచిత్ర పరిణామానికి ఆమె ఆశ్చర్యపోయింది. ఎలాగో తేరుకుని కెల్లగా కేకలు పెట్టింది. ఈ అరుపులు విని ఆమె బంధువులు కాకి కోసం చెట్ల మీద వెతికారు. కాని ఫలితం దక్కలేదు. బంగారు గొలుసు హారాష్ కాకి అన్నట్టు, కాకి పలాయించింది.



ప్రదర్శనలలో కెల్ల గొప్ప ప్రదర్శన
ప్రఖ్యాతి గాంచిన, బ్రహ్మాండమైన ప్రదర్శన
అదే అమర్ సర్కస్
1981 ఏప్రిల్ 23 నుండి
దారుసలాం గ్రౌండ్స్—హైదరాబాదు

చిత్తూరు జిల్లాలో వడగళ్ల వాన: 6 తాలూకాల్లో పంట నష్టం

చిత్తూరు, ఏప్రిల్ 20:

చిత్తూరు జిల్లాలో దుర్భిక్షానికి గురైన ఆరు తాలూకాలలో వడగళ్ళవాన పడటంతో మూలిగేసక్కపై తాటిపండు పడ్డవలుగా అక్కడి స్థితి తయారయింది. 3722 ఎకరాల్లో పంట దెబ్బతింది. ప్రాణనష్టం ఏమీలేదు. 8 ఇళ్లు కూలిపోయాయి. 76 ఇళ్లు దెబ్బ తిన్నాయి.

బనగానపల్లి, పాయల్పాడు, పుంగనూరు, పలమనేరు, పుత్తూరు, చంద్రగిరి తాలూకాలు ఈ వడగళ్ల వానకు బాగా తెబ్బతిన్నాయని జాయింట్ కలక్టరు శ్రీమతి ఆర్. చుక్కి పత్రికల వారికి చెప్పారు. ఈ ప్రాంతాలలోని రైతులకు ఇవ్వామని, అప్పులు సమాన్లను వాయిదా వేయమని ఆ ప్రాంతంలోని బ్యాంకులను కోరామని ఆమెచెప్పారు. అవసరమైతే కొత్తగా అప్పులు ఎంజూరు చేయమని కోరామని అన్నారు. ఈ ప్రాంతంలో ప్రజలకు అవసరమైన సహాయం అందించమని బి. డి. వో. లను కోరామని చెప్పారు.

ఈ సమస్యల గురించి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియ చేశామని జిల్లా కలక్టరు శ్రీ వి. ఎస్. పంత్ అన్నారు. మామూలు సహాయ కార్యక్రమాలు ప్రారంభించామని, ప్రభుత్వం నుంచి అదేశాలు అందగానే మరింత సహాయం అందించే చర్యలు అన్నారు.

రెండువర్గాల మధ్య కొట్లాట: 12 మందికి గాయాలు

మచిలీపట్నం, ఏప్రిల్ 20:

చారకపూడిలో రెండు వర్గాల మధ్య జరిగిన కొట్లాటలో 12 మంది శుక్రవారం నాడు గాయపడ్డారు.

ఒక వర్గానికి చెందిన 30 మంది సోడా బుడ్డు, ద్రావకం సీసాలు, కర్రలతో మరో వర్గంపై పైతెరైరం పురస్కరించుకొని దాడి చేశారని ఆ దాడిలో గాయపడ్డారని పోలీసులు చెప్పారు. పోలీసులు కేసు నమోదు చేశారు. తిరిగి కక్షలు పెరగకుండా అక్కడ బందోబస్తు ఏర్పాటుచేశారు. గాయపడ్డవారిని చికిత్స కోసం ఆసుపత్రికి పంపించారు.

ఈస్టర్ ప్రార్థనలో బాంబు పేలుళ్లు: 13 మంది మృతి

మనిలా, ఏప్రిల్ 20:

దక్షిణ ఫిలిప్పీన్స్‌లో రెండు చేతిబాంబులు పేలి ఆదివారంనాడు 13 మంది మరణించారు. పలువురు గాయపడ్డారు.

ఈస్టర్ పండగ సంబరంగా ఒక చర్చిలో పండలాది క్రైస్తవులు ప్రార్థనలు జరుపుతుండగా ఈ ప్రమాదం సంభవించింది. పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

దొంగనోట్లు ముద్రించిన నలుగురి అరెస్టు

తిరువనంతపురం, ఏప్రిల్ 20:

తిరువనంతపురంలో దొంగనోట్లు ముద్రిస్తున్న నలుగురిని అరెస్టు చేసి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఖర్చుపెట్టని కేటాయింపులు: నష్టం తెచ్చే పెట్టుబడులు

హైదరాబాద్, ఏప్రిల్ 20:

నిన్నగాక మొన్నటి శాసన సభ బడ్జెట్‌ను ఆమోదించి 1600 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టమని ప్రభుత్వ యంత్రాంగానికి అధికారం ఇవ్వటం జరిగింది. ఈ సొమ్ము ఎలా ఖర్చు చేసింది, ఏ పథకం కోసం కేటాయించింది, ఆ పథకానికి ఖర్చు చేశారా లేదా, ఏమైనా మిగిల్చారా లేక ఎక్కువ ఖర్చు పెట్టారా అనే వివరాలన్నీ సంవత్సరం తర్వాత తెలుస్తాయి. ఆ వివరాలన్నీ సైన్స్ అకౌంట్స్ అప్రోప్రియేషన్ ఎక్కౌంట్స్ పేరుతో శాసన సభకు సమర్పిస్తుంటారు.

ఆ రిపోర్టులు చదువుతుంటే, వుతిపోయినంతమేని అవుతుంది ప్రభుత్వం నడవడమనే వ్యాపారం ఇంత నష్టజాతకంగా నడుస్తుందా అని ముక్కు మీద వేలు పెడుకోవలసివస్తుంది. ఉదాహరణకు ప్రభుత్వం అనేక కార్పొరేషన్లలో కంపెనీల్లో, ఫ్యాక్టరీల్లో 300 కోట్లరూపాయలు పెట్టింది. ఇందుకుగాను 1979—80 లో కేవలం నాలుగు కోట్లుమాత్రం డివిడెండ్లు వడ్డీ రూపే ఆదాయం సంపాదించ గలిగింది. అంటే, రూపాయి పెట్టుబడికి ఒక్కపైసా కూడా ఆదాయం సంపాదించలేక పోయినట్టన్నమాట. ఒక్కటిట్టి, ఏగణాలన్నీ డిపెడెడు ప్రకటించాయి. సహకార సంస్థల సంగతి చెప్పనవసరం లేదు. ఏ షాపుకారు అయినా రూపాయకు ఏది పైసలు లాభం లేనిదే వ్యాపారం చేయడు. కాని ప్రభుత్వం 300 కోట్లరూపాయలపెట్టుబడిపెట్టి రూపాయకు పైసా ఆదాయమైనా సంపాదించలేకపోయింది.

ఏర్పాటుల వ్యవహారం ఇలా వుండగా నీటిపారుదల ప్రాజెక్టుల సంగతికూడ అదే దోరణిలోవుంది. అన్ని సదుపాయాలు పొంగలు రుణాలు, ఋణసహాయాలు అన్నీ ఏర్పాటుచేసి పనులకే ఇస్తారుగాని, రైతులు చిన్నమొత్తాలు చూస్తున్నారని కొంతమంది రైతునాయకులు ప్రభుత్వాన్ని విమర్శిస్తుంటారు. ప్రభుత్వం 16 భారీ, మధ్యతరగతి నీటిపారుదల ప్రాజెక్టుల మీద 1977—78 వరకూ 680 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టింది. వీటిలో కె. పి. కెనాల్, జకింగ్ హోప్ కెనాల్, కృష్ణా డెల్టా ఎధకాలుతప్ప, మిగతా ప్రాజెక్టులన్నింటిలో పెట్టినపెట్టుబడి మీద కనీసం ఆరు శాతం వడ్డీ కూడా గిట్టలేదు. కోటిరూపాయలకుపైగా పెట్టుబడి పెట్టిన 14 ప్రాజెక్టులమీద మొత్తం ఆదాయం 9.92కోట్లరూపాయలు కాగా, ఖర్చు 9.30 కోట్లరూపాయలు అయింది. పెట్టుబడిమీద రావాల్సిన 9.71 కోట్లరూపాయలు వడ్డీ కూడా శక్కలోకి తీసుకుంటే, తరుగు 9.14 కోట్ల రూపాయలు. ఇంత నష్టంతో నైనా నీటి సరఫరా చేస్తుంటే ప్రభుత్వం రైతులకు ఏమీ చెయడలేం దనడం న్యాయంకాదు.

స్థానికసంస్థలు, సహకార సంస్థలు, పరిశ్రమలు ఇలా అనేక సంస్థలకు ప్రభుత్వం రుణాలిస్తుంటుంది.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు (1938 - 1972)

గంటల పంచాంగం

శ్రీ దుర్మతినామ సం. చైత్ర బహుళ విదియ :
1981 వ సం. ఏప్రిల్ 21 మంగళవారం బ. విదియ: సా. 6—17,
విశాఖ రా. 9—32, వర్జ్యం రా. 2—01 ల 3—49 వ.
1981 వ సం. ఏప్రిల్ 22 బుధవారం బ. తదియ: రా. 8—42
అనూరాధ రా. 12—27, వర్జ్యం లేదు.

ఒరులేయని యొరుతెంతిమి నరయక ఉన్నపేరుమును తన మనంబునకగు దా
వారులకు నవి సేయకునికి వలాయణము పరమ ధర్మపథములెల్లన్
[మహాభారతము]

శ్రీ దుర్మతినామ సం. చైత్ర బహుళ. విదియ మంగళవారం

వెంకటరామన్ సూచనలు

ఎసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అనే వాణిజ్య సంస్థల సంఘం యొక్క 61వ వార్షికసమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వెంకటరామన్ కొన్ని ముఖ్యమయిన సూచనలు చేశారు. వాటిలో ప్రయివేటు రంగానికి ఇచ్చిన హితవు ఒకటి. ప్రభుత్వంవారు ప్రయివేటు రంగాన్ని ప్రోత్సహించటానికి కొన్ని చర్యలు తీసుకుంటున్నారు కనుక వాటికి తగినవిధంగా ప్రయివేటురంగం అభివృద్ధి చూపించాలని ఆర్థికమంత్రి అన్నారు. భారతదేశంలో కొన్ని పెద్ద వాణిజ్యసంస్థలు ఉన్నాయి. వాటికి ప్రభుత్వంవారు తగినప్రోత్సాహం ఇవ్వటం లేదనటానికి వీలులేదు. మొత్తంమీద నిఖిలధనలు ఎక్కువ అయిపోయి వ్యక్తులు, సంస్థలు మరుకుగా పనిచెయ్యకుండా అడ్డుపడుతున్నామన్న ఆరోపణమాత్రం తరుచు వినవడుతూ ఉంటుంది. ప్రభుత్వ యంత్రాంగం విపరీతంగా విస్తరించటం దీనికొక కారణం. "ఎర్రనాడా"గా వర్ణింపబడేది బాగా పెరగటం మరొక కారణం. ఈ రెండు అంశాలూ అవినీతిని పెంచేందుకు కారణాలవుతున్నాయనటంలో కూడా సందేహం లేదు. ప్రపంచంలో ఎన్నో దేశాలు తమ పరిశ్రమలనీ, వ్యవసాయాన్నీ మెరుగుపరుచుకుని తమ ప్రజల జీవన ప్రమాణాలని అభివృద్ధి చేసుకుంటున్నాయి. భారతదేశం ఇటువంటి ప్రయత్నం చేస్తోందికాని ఫలితాలు సంతృప్తికరంగా లేవు. రోజు రోజుకీ జనాభా పెరుగుతోంది పెట్టుబడి ఆశించిన ఫలితాలని ఏ మాత్రం ఇవ్వటం లేదు. ఈ పరిస్థితికి ప్రభుత్వరంగం ఎంత వరకు బాధ్యత వహిస్తోందో తెలుసుకోనటం ముఖ్యం. భారతదేశంతో పోల్చదగిన జనసంఖ్య కలది చీనా మాత్రమే. ఈ దేశంలో కొన్ని దశాబ్దాలుగా నియంత్రృత్వం కొనసాగుతోంది. భారతదేశం కన్నా చీనా ఉత్పత్తి అధికం అని లెక్కలు తెలుపుతాయి. అయితే, తక్కువ జనాభాకల అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ప్రజాస్వామ్యమే నడుస్తోంది. ఎంతో చిన్న దేశమయిన జపాన్ అన్నిటినీ అతిక్రమిస్తోంది. దీనంతటినీ పట్టి భారతదేశం అభివృద్ధికి కావలసిన కీలక విధానం ఇక్కడి జనాన్ని ఉత్తేజ పరచగలిగిన విధానం మాత్రమేనని ఊహించవచ్చు. ముందు ఇక్కడ వ్యవసాయం బాగా మెరుగుపడే విధానాలని అవలంబించాలి. ఫలితాలు తక్కువ ఇచ్చే పెద్ద ప్రాజెక్టుల మీద, భారీ పరిశ్రమలమీద మోజు తగ్గించుకుని తక్కిన రకాల వాటిమీద ఎక్కువ శ్రద్ధ చూపించటం మంచిది. ఆర్థికమంత్రి "బేరర్ బాండుల" ద్వారా దొంగడబ్బుని సేకరించటానికి ప్రభుత్వంవారు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఈ విధంగా సేకరించిన ధనం ఎప్పటిలాగే ఫలితాలు ఇవ్వని పెట్టుబడి, కర్చులకి వినియోగించబడితే కలిగే ప్రయోజనం ఏదీ ఉండదు. కొన్ని పాశ్చాత్యదేశాలలో దిగుమతుల మీద ఆంక్షలు రావటం శ్రీ వెంకటరామన్ విమర్శకి గురి అయింది. వీటికి కార్మిక సంఘాల వత్తిడి కూడా చాలా వరకు కారణం అవుతున్నట్టు చెప్పబడుతోంది. ఆర్థిక మంత్రి చమురు లేక పెట్రోలుదిగుమతుల భారాన్ని గురించిదిప్పారు. ఈముడి పదార్థాన్ని పాశ్చాత్యదేశాలు దుబారాగా వాడటంవలననే నేటి పరిస్థితులు ఏర్పడ్డాయనవచ్చు. అన్ని విధాలుగానూ వెనుకబడిన్న భారతదేశంలో ఇంధనాల వాడకం విషయంలో ఇంకా పొదుపు రాలేదనే అనాలి. ప్రయివేటు రంగానికి చెప్పిన హితవులో పొదుపు అవసరంకూడా ఒక అంశం అయిఉంటే బాగాఉండేది. జనాభా అదుపులో ఉంచాలన్న ప్రచారాన్ని ప్రభుత్వం తిరిగి తీవ్రంగా చేయాలి. ప్రచారంతోబాటు కుటుంబనియంత్రణ విధానం ఒక దానిని రూపొందించుకోవాలి.

న్యూ దిల్‌సుక్‌నగర్ కిరాణాకొట్లలో దొంగతనం

హైదరాబాదు, ఏప్రిల్ 20: న్యూ దిల్‌సుక్‌నగర్ ప్రాంతంలో గత వారం రోజుల్లో ఏడు కిరాణా కొట్లనుండి ఒరల్ రూపాయల ఆస్తి దొంగతనం జరిగిందనీ, ఈ దొంగల ముఠాను పట్టుకోవటంలో మలక్‌పేట్ పోలీసులు విఫలమయ్యారనీ, జనతాపార్టీ నగరశాఖ ఉపాధ్యక్షుడు శ్రీ దుగ్గు భద్రప్ప తమ విచారం వ్యక్తంచేశారు.

యాభై వేల పైబడిన జనాభా నివసించే ధిల్‌సుక్‌నగర్, ఛార్మినార్, కమలానగర్, హుసేనీఆలంనగర్, పోస్టల్ కాలనీ, న్యూ దిల్‌సుక్‌నగర్ ప్రాంతాల్లో కాంతిభద్రతల విషయమై ఇటీ. మీ. దూరంలో గల మలక్‌పేట్ పోలీసు స్టేషనుకి అవసరమైనప్పుడు వెళ్ళడం కష్టమవుతోందని వారు ఆరోపించారు.

శీఘ్రగతిలో అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకై వెంటనే పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని హోంమంత్రి శ్రీ ప్రభాకరరెడ్డికి వారు విజ్ఞప్తి చేశారు. [హి.వ]

బాల్యంలోనే కళాకారిణులు తయారీకి కృషి

పేరు— పోలిశెట్టి బాలి సరోజిని. ఇక్కడ కళాకారిణి వెంకటేశ్వర్లు గారి కుమార్తె. ఆయన కళాకారుడే కాక, ఆ కళలో ఎన్నో పరిశోధనలు చేసి, ఎన్నో కొత్త విషయాలు కనిపెట్టి, ఆ కళకు ఎంతో సేవ చేసిన మహనీయుడు. అయితే తన కళాకళ తెలుసుకోవడం కనిపిస్తుంది. దీనిపై కళాకారిణి వద్ద పేరు ఆశక్తుడని గుర్తించి, ఈ పరిశ్రమతో

శ్రీ పిమ్మారి వరసింహారావు

పూర్వంనుండీ పరిచయం ఉన్న కుటుంబానికి చెందిన శ్రీ పిమ్మారి వరసింహారావు, ఆతని మిత్రుడు శ్రీ మద్దాలి వెంకట శేషగిరి, కొద్దిరోజుల్లో రూపొందించిన కళాకారి డోర్ కర్టన్లు ఇక్కడి కలెక్టరు శ్రీ ఎ. వి. ఎస్.

కళాకారిక కర్టన్‌పై కళంతో రూపొందించిన 'వీణాధరి' చిత్రం

రెడ్డికి చూపారు. వారు చేసిన కొన్ని సూచనలతో మెరుగుపరచి విదేశీయులకు ప్రదర్శించారు.

శ్రీ పిమ్మారి వరసింహారావు బి. ఏ, బి. ఇ. డి, ఆనర్సిగిత్త జూనియర్ కళాశాలలో సూక్ష్మాలు అసిస్టెంటుగా పనిచేస్తున్నారు. "పెంటింగ్, బ్లాకుల తయారీతోపాటు, సాంకేతిక ఎఫెక్టులు ఇస్తానని, 1927 లో పారిటి దొర (మదరాసు ప్రభుత్వనటుడు దొరు) అందరు వచ్చి ఈ కళ బోధించేందుకు ఇక్కడి ఒక పాఠశాలలో తమ తండ్రిని ఆయనకు సహాయపడమని కోరారు. తరువాత కాలంలో ఆ వృత్తి విద్యార్థులు వారు శిష్యులు అయ్యారు. ఆయన చనిపోక తరువాత, కళంతో చిత్రం రూపొందించాలన్న ధ్యేయంతో ఈ పాత్రధారుల కర్టన్లను తయారు చేయటం జరిగిందని, ప్రభుత్వం కోరితే కళాకారి కాంప్లెక్సులోనే వారికి శిక్షణ ఇవ్వగలనని, పర్యవేక్షణ కూడా చేయగలనని శ్రీ వరసింహారావు చెప్పారు.

శ్రీ మద్దాలి వెంకట శేషగిరి అతిక కళల్లో డిప్లమా పొందారు. తన కళ



శ్రీ మద్దాలి వెంకటశేషగిరి

చేయటంలో దిట్ట. కొంతకాలం రివిన్యూశాఖలో పనిచేశారు. తిరుపతి సెంట్రల్ స్కూల్‌లో ఆర్టు టీచరుగా కూడా పనిచేసి, ప్రస్తుతం ఇందరులోని ప్రభుత్వ రాంజీ ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ టీచరుగా పనిచేస్తున్నారు. 1978—79 లో

యిందులోని "గౌతమబుద్ధ" చిత్రం పూర్తిగా కళంతోనే రూపొందించ బడిన కళంకారీ పనితనం

ఉత్తమ డ్రాయింగ్ టీచరుగా కృష్ణా జిల్లా బహుమతి అందుకున్నారు.

వీరిరువురు ఇతరులపై ఆధారపడకుండా ఉద్యోగాలుచేస్తూ, విరామ సమయంలో పదిరోజుల్లో పిఠాపురం తయారు చేశామని, శ్రీ శేషగిరి రాత్రి పగలు అర్థరాత్రి అయినా ఆ పనిచేసి ఉండేవారని, దీనికి

పూర్తిగా కళంతో వ్రాయబడిన 'కృష్ణలీల' చిత్రంతో కళంకారీ కర్టన్

టెక్నికల్ ఎఫెక్టు తాను అందించినవి శ్రీ వరసింహారావు చెప్పారు.

ఈ కళంకారీ పరిశ్రమను గురించి బాలబాలికలకు శాస్త్రీయంగా తగిన

'అజంతా శిల్ప చిత్రం' కళంతోమాత్రమే కళంకారీ వస్త్రంపై లిందులో తూడవచ్చు

శిక్షణ యిస్తే, ఈవేళ, చిరస్థాయిగా ఉంటుందని, అందుకు తగిన ఉత్సాహ, ప్రోత్సాహాలు కావాలని ఉభయులు అన్నారు.

పెడన సమీపంలోని తోటమూల గ్రామంలో ముందడుగు పథకం క్రింద ఏర్పాటైన కళంకారీ కాంప్లెక్సుకు కోరితే పర్యవేక్షణ, శిక్షణ ఇస్తానని, ఆ మధ్య ఇది వెళ్లి చూరి వచ్చామని, అక్కడివారికి సుశిక్షణ అవసరం ఉందని, వారైన శిక్షకులు, పర్యవేక్షకులు అక్కడ లేరని శ్రీ వరసింహారావు అన్నారు.

—శ్రీ పిడుగు రామలింగయ్య

తేళ్ళు

కథలు-వాస్తవం

ఆర్యా, వాడుక్కి వెంకట్యేశ్వరస్వామి రథోత్సవం గురించి శ్రీ క్రొవ్వి లింగరాజు గారి వ్యాసం చూచి ఈనాటికలు: నా ఆంధ్ర ప్రజలకు ఈవిషయాన్ని వివరించినందుకు అభినందిస్తున్నాను.

ఆనాటి విషయాలు ఆ ప్రాంతం వారు కథలుగా చెప్పడం విన్నాను. వాస్తవాన్ని కనులారా చూచిన వారింకనూ చుట్టుప్రక్కల రావి, రావులపాలెం, పూలబలక, అంకంపాలెం వగైరా గ్రామాలలో జీవించి ఉన్నారు. దయచేసి వారిని కలసి వారికి జ్ఞాపకం ఉన్నంత రికార్డు చేయడం జాగ్రత్త చేయడం ఎంతైనా అవసరం.

ఆ సమరంలో మన వారి ఆయుధాలు సోడాలు, రాళ్లు కాగా పోలీసులు తుపాకీలుఏయోగించి కూడా నిరోధించలేకపోయారట. ఇన్‌స్పెక్టర్ అంకం పాలెం వద్ద బల్లకట్టుపై కాలువ దాటడానికి దారి పడువున పోలీసులకు తుపాకులిచ్చి నిలబెట్టివాడట. ఈ విషయాలు రావులపాలెం వాస్తవ్యులు ఆనాటి గ్రామ సర్పంచ్ కి. శే. శ్రీ వెంగల రామిరెడ్డిగారు చెప్పేవారు.

ఆంధ్రులు స్వాతంత్ర్యోద్యమములో పిరిగా పాల్గొనివారనుటకు నిదర్శనం ఈ ఉదంతం. ఈ విషయాలు ఇంకనూ వివరంగా కనీసం ఆంధ్ర ప్రజలకన్నా తెలియవలచడం అవసరం.

ముత్యాలస్వామినాయుడు పి.ఇ.టి., జిల్లా పరిషత్ హైస్కూలు, కొమరగిరి పట్నం, అమలాపురం తాలూకా, (తూ.గో.)

మన బాధ్యత

ఆర్యా కందుకూరి వీరేశలింగంగారి తాలూకు డైరీలు, లేఖలు ఉన్నవీ, లభిస్తున్నవే చాలా తక్కువ. తక్కువమన కూడా మైక్రో ఫిల్ము ద్వారా భద్రపరచుకొనే స్థితిలో ప్రపంచ తెలుగు మహాసభల వంటి గొప్ప కార్యక్రమాన్ని చేసుకొనున్న ఈ మన తెలుగు జాతికి లేదా?

అయిన పుస్తకాలు, అయిన ఉపయోగించిన పరికరాలు శాస్త్రీయంగా భద్రపరచడంలో మనం మనం వహిస్తే భావి తరాల వారు మనలను తూర్పారబట్టకుండా పూలుకడుతారా?

శాస్త్రి, ఎన్. ఎస్., బాబు మెడికల్ స్టోర్స్ దేవీ చౌక్, రాజమండ్రి—53104.

చీరాల ఎన్నిక

ఆర్యా, 5—4—81వ తేదీన జరిగిన చీరాల ఉప ఎన్నికలో జనతాఅభ్యర్థి అయిన శ్రీ పణ్ణా చంద్రమౌళి తన సమీప కాంగ్రెస్ అభ్యర్థిపై అఖండ మెజార్టితో చారిత్రాత్మకమైన విజయాన్ని సాధించారు. ఈ విజయం పార్టీకీ, అభ్యర్థికీ, మాత్రం పరిమితం కాదు. అంతరాత్మ ప్రబోధంతో వోట్లు వేసిన రాజకీయ చైతన్యగల వోటరు మహాశయులది. ఈ ఉప ఎన్నికను పురస్కరించుకొని అధికార హోదాలో యున్న ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్యగారు కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రజలకు అనేక విధాల లేనిపోని మాటలు చెప్పారు. మిన్ను అంటే ధరలు ప్రజలు పడే బాధలు అంజయ్యగారి మాటలకు విధేయత చూపలేదు.

జనతా విజయంగూర్చి కొందరు అంజయ్యగార వద్ద ప్రస్తావించగా ఈ విజయం నిజం కాదు. అని, కాంగ్రెస్‌లోని కొన్ని మనుతగాదాల వల్ల ఇలా జరిగింది అని అంటేగాని ఇందిరపై ప్రజలకు విశ్వాసం పోలేదు అని ముఖ్య మంత్రి అనటం విజ్ఞత అనిపించుకొంటుందా.

ఇందిరపై ప్రజలకు విశ్వాసంయుంటే కంటికోట అనబడే ఆంధ్రప్రదేశ్‌లో జనతా అభ్యర్థి అద్భుత విజయంతో గెలవవలసిన ఎని వచ్చినది. నిదురపోయే ప్రభుత్వాన్ని తట్టి లేపిన వీరాల వోటరు మహాశయులకు మా అభినందనలు.

హోటల్ రాజు, ఈ పూరుపాలెం, చీరాల, (ప్రకాశం) 523166.

ఆర్ టీ సీ

ఆర్యా, ఆర్టీసీ అధ్యక్షులుగా శ్రీరుకు దనం, విజయాలనీ, విజ్ఞత, కలిగిన శ్రీ వల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కావడం చాలా సంతోషదాయకమైన విషయం. ఈ సందర్భంలో ఆర్టీసీ ఎంత నిర్లక్ష్యంగా పని చేస్తున్నదో చెప్పడానికి చిన్న ఉదాహరణ ఇది.

విజయవుర సౌత్, వాగాల్సున సాగర్ ప్రాజెక్టుకు కుడి వైపున గుంటూరు జిల్లాలో వున్న పరిధాల్లు టవున్ షిప్ కాలనీ. ఇక్కడ తంతి తపాలా కార్యాలయం ఉంది. పోస్టల్ రద్దీకూడా (పెక్కు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర సంస్థలు, రేసిడెన్షియల్ కాలేజీ ఉన్నందున) ఎక్కువ. మాచర్ల డిపోకు చెందిన బస్సులద్వారా తపాలా సంచులు చేరవేయబడతాయి. అంటే మాచర్ల డిపోకు చెందిన ఏ ఒక్క బస్సు సర్వీసు 'కాలపాలవ' మవుతుంది. 'డ్రైవాదినం సర్వీసు— ఆర్టీసీ బస్సు అనే ప్రజా నానుడికి ఈ డిపో చక్కని 'పుల్లరు' నిస్తుంది. టన్నరాలు పంపే నిర్ణీత సమయాలను 2 గంటలు వేచి వుండి తరువాత ఆ తపాలోద్యోగి బంగీలను 'ఏ బస్సు రాక పోవడంతో' తిరిగి వెనుకకు తీసుకోవడం దాదాపు నిత్యకార్యమవుతున్నది. (2) ఒక వేళ వచ్చినా సమయానికి తపాలా సంచులు కండక్టర్ స్వీకరించడని సంతతివచ్చుకుండా అంటే స్వీకరిస్తానని (బాధ్యత ఉండదు గనుక) అంటాడు. విజయవుర సౌత్‌లో సాయంత్రం 3 గంటలకు తపా కట్టి లర్టీసీ బస్సు ద్వారా మాచర్లకు పంపించాలి. ఆ తపాల సంచులను మాచర్లలో సాయంత్రం 5.30 గంటలకు గుంటూరు వెళ్లే రైలులో అందించాలి.

